భారీ వర్షం.. కాలనీలు జలమయం



జలమయమైన ఎన్‌ఎండీసీ కాలనీ



డీమార్ట్ ఎదురుగా పొంగుతున్న మ్యాన్‌హోల్..



జలమయమైన లోతట్టు ప్రాంతాలు..

కాప్రా సాయిరాంనగర్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కుషాయిగూడ: భారీ వర్షం కారణంగా పలు కాలనీలు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లడంతో పలు వీధులు బురదమయం కాగా ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరి చెరువులను తలపించాయి. మంగళవారం తెల్లవారు జామున కురిసిన వర్షం ధాటికి ప్రజలు బయటకు రాలేని పరిస్థితులు ఏర్పడగా.. పలుచోట్ల చెట్లు రోడ్లపై కూలిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. చర్లపల్లి డివిజన్ కృష్ణారెడ్డినగర్, వెంకటరెడ్డినగర్ కాలనీల్లో వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. డీమార్ట్ ఎదురుగా ఉన్న మ్యాన్‌హోల్ పొంగి పొర్లి శివసాయినగర్ కాలనీని ముంచెత్తింది. సాయినగర్‌లోని అంతర్గత రోడ్లన్నీ నల్లటి మురుగు నీటితో నిండి భయానక పరిస్థితులు నెలకొన్నాయి.

- చర్లపల్లి పారిశ్రామికవాడ ప్రధాన రోడ్డుపై భారీ వృక్షం కూలిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఐలా అధికారులు స్పందించి వృక్షాన్ని తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం పలు ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు తగిన సూచనలు చేశారు.

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్, ఆర్‌కేనగర్ రైల్వే బ్రిడ్జి వద్ద వరదనీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతసరస్వతీనగర్, ఎన్‌ఎండీసీకాలనీ, కళ్యాణ్‌నగర్, సీఫెల్ కాలనీల్లో వర్షపునీరు నాలాలు నిండి కాలనీలు జలమయమయ్యాయి. సర్కిల్ ఉప కమిషనర్ రాజు ఉదయం పరిస్థితి సమీక్షించారు.



చర్లపల్లి పారిశ్రామికవాడలో రోడ్డుపై కూలిన వృక్షాన్ని తొలగిస్తున్న దృశ్యం

ముంచెత్తిన వాన...

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైనా భవానీనగర్, గ్రీన్‌హిల్స్‌కాలనీ, న్యూ భవానీనగర్‌కాలనీ, అన్నపూర్ణ కాలనీ మర్రిగూడ, అశోక్‌నగర్ ప్రాంతాల్లో పలు కాలనీలు జలమయమయ్యాయి.

కార్పొరేటర్ పర్యటన...

మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి వర్షాన్ని లెక్కచేయకుండా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు. డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ బిక్షపతి తదితరలు పాల్గొన్నారు.

- నాచారం డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్‌శేఖర్ అధికారులతో కలిసి పర్యటించారు. లోతట్టు ప్రాంతాలైనా ఇందిరానగర్, రాఘవేంద్రనగర్, కూరగాయల మార్కెట్ లోకి వరదనీరు వచ్చి చేరుతుందన్నారు.

శాశ్వత పరిష్కారానికి చర్యలు..

అల్వాల్: అల్వాల్ డివిజన్ పరిధిలోని నాగిరెడ్డికాలనీ, అయ్యర్‌బస్తీ, ఓల్డ్ అల్వాల్, పెంటారెడ్డినగర్, రెడ్డి ఎన్‌క్లేవ్ తదితర కాలనీల్లో వరదనీరు నిలిచిపోయిన ప్రాంతాలను మంగళవారం కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. డీఈఈ రఘు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రామారావు, నాయకులు మల్లేష్‌గౌడ్, ప్రేమ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే బండారి

కాప్రా: వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలకు పలుకాలనీల్లో జలమయమయ్యాయి. ఈ నేపథ్యంలో సాయిరాంనగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీఆర్‌ఎస్ నేతలు ఎం.కే. బద్రోద్దీన్, కాసం మహిపాల్‌రెడ్డి, బైరి నవీన్‌గౌడ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి రవి, కార్పొరేటర్లు అమర్‌సింగ్, భీమ్‌రెడ్డి నవీన్‌రెడ్డి, నాయకులు తూంకుంట్ల శ్రీధర్‌రెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి మంగళవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి సమస్యలున్నా మున్సిపల్ అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని చెప్పారు.



సాయినగర్ కాలనీలో మురుగుతో అంతర్గత రోడ్లు..



ఇందిరానగర్‌లో కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్



పర్యటిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



కాలనీల్లో పర్యటిస్తున్న కార్పొరేటర్ శాంతి, అధికారులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: సర్దార్ పటేల్‌నగర్‌లో సమస్యలపై అధికారులు స్పందించాలని కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. కాలనీలో నీటి సరఫరా చేసే పవర్‌బోర్ పనిచేయకపోవడంతో నూతన మోటర్‌ను ఏర్పాటు చేసి కాలనీ ప్రజలకు అప్పగించారు. అనంతరం ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దోమల బెడద ఎక్కువగా ఉందని, వీధి దీపాలు వెలగడం లేదని, నాలాల్లో పూడిక తీయించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన కార్పొరేటర్ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

కమలానగర్‌లో 'సైంటిఫిక్ టెంపర్ డే'

కాప్రా: రాష్ట్ర ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ కార్యాలయంలో 'సైంటిఫిక్ టెంపర్ డే' ను నిర్వహించారు. మంగళవారం ప్రముఖ హేతువాది నరేంద్ర దభోల్కర్ వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభను ఏర్పాటు చేశారు. గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. హేతువాది, సంఘసంస్కర్త, వైద్యుడిగా నరేంద్ర దభోల్కర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాట సమితిని ఏర్పాటు చేసి అనేక మందికి అవగాహన కల్పించారని వివరించారు. సామాజిక ఉద్యమ నాయకులు కోమటి రవి, స్ఫూర్తి గ్రూప్ ప్రతినిధులు శ్రీమన్నారాయణ, జైరాజు, చంద్రశేఖర్, సంతోష్, ఉన్నికృష్ణన్, శ్రీనివాస్, లక్ష్మయ్య, శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈసీఐఎల్‌లో ట్రా 'ఫికర్' !



ఈసీఐఎల్-మౌలాలీ మార్గంలో

కాప్రా: ఏఎస్‌రావునగర్, ఈసీఐఎల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు అధికమవుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ సమస్య మరింతగా పెరుగుతుంది. ఈసీఐఎల్ చౌరస్తా నుంచి మౌలాలీ వరకు దాదాపు 2 కిలోమీటర్ల మేర సోమవారం రాత్రి వాహనాలు నిలిచిపోయాయి. మరో వైపు ఏఎస్‌రావునగర్ రాధిక చౌరస్తా వైపు కూడా కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ట్రాఫిక్‌లో ఇరుకున్న ప్రయాణికులు చేసేదేమి లేక క్యాబ్‌లు దిగి నడుచుకుంటూ వెళ్లారు. చిన్నపిల్లలతో ఉన్న తల్లిదండ్రులు మరింతగా ఇబ్బందులు పడగా.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

బాధ్యతల స్వీకరణ

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా బాల శ్రీనివాసరావు, శానిటేషన్ విభాగం ఏఎంహెచ్‌ఓగా డాక్టర్ మంజుల బాధ్యతలు స్వీకరించారు. అక్రమ నిర్మాణాలు, చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని శ్రీనివాసరావు, సర్కిల్‌లో మెరుగైన శానిటేషన్ అమలుకు చర్యలు తీసుకుంటామని డాక్టర్ మంజుల తెలిపారు.

వినతిపత్రం అందజేత

మౌలాలి : హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ కె.అశోక్ రెడ్డిని ఖైరతాబాద్ కార్యాలయంలో వినాయక్‌నగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె మాట్లాడుతూ.. వాజ్‌పేయినగర్, డిఫెన్స్‌కాలనీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, బడ్జెట్ మంజూరు కోసం అభ్యర్థించారు. సరిపడా బడ్జెట్ లేకపోయినా కొన్ని పనులను మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు.

ఆరాధనోత్సవాలు ప్రారంభం

మల్కాజిగిరి: రాఘవేంద్రస్వామి మఠంలో 353వ ఆరాధనోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. పూర్వారాధనలో భాగంగా ఉదయం కనక మహాపూజ, అష్టోత్తర సహిత విశేష ఫల పంచామృతాభిషేకం, అలంకారసేవ, సాయంత్రం రథోత్సవం, మహితి నాట్య అకాడమీ బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు, పండితులు అక్షయ్‌కుమార్‌చే రాఘవేంద్ర విజయంపై ఉపన్యాస కార్యక్రమం జరిగింది.

విద్యార్థికి చేయూత

మల్కాజిగిరి: జేఎల్‌ఎస్‌నగర్‌కు చెందిన అక్షయ్ మల్కాజిగిరిలోని ప్రైవేటు పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. ఇటీవల తండ్రి గుండెపోటుతో మృతి చెందాడు. చదువుకు ఇబ్బంది కలగకుండా మల్కాజిగిరికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత జీఎన్వీ సతీష్‌కుమార్ రూ. 19,000, అతడి స్నేహితులు మయూరి మెడికల్స్ నిర్వాహకులు అశోక్, కిరణ్‌లు రూ 19,000 సాయం అందజేశారు. కన్న, సంతోష్, సంజయ్, రాజు పాల్గొన్నారు.

కోదండరాంకు శుభాకాంక్షల వెల్లువ

మల్లాపూర్ : గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైనా ప్రొఫెసర్ కోదండరాంకు మల్లాపూర్ అన్నపూర్ణకాలనీకి చెందిన ఆంజనేయ ప్రసాద్, నెహ్రూనగర్‌కు చెందిన ప్రభాకర్‌లు వేర్వేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

ఉప్పల్ : ఆర్థిక ఇబ్బందులతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకానగర్ బొడ్రాయి ప్రాంతానికి చెందిన సిలివురం రవితో 15 ఏళ్ల క్రితం అనితకు వివాహమైంది. రవి ఆర్టీసీక్రాస్ రోడ్డులో టీ బండి నడిపిస్తాడు. కాగా వీరికి ఇద్దరు సంతానం రఘు(11), రాహుల్(8) లు ఉన్నారు. గత కొద్ది కాలంగా ఆర్థికంగా వీరు ఇబ్బంది పడుతున్నారు. 19న ఎప్పటిలాగే భర్త టీ బండి వద్దకు వెళ్లాడు. పిల్లలు మరో గదిలో ఆడుకుంటుండగా.. అనిత ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు గమనించి భర్తకు సమాచారం ఇవ్వడంతో అతడు వచ్చి చూసేసరికే ఆమె మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం



పీరుసాహెబ్

మేడిపల్లి: ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. బోడుప్పల్ మణికంఠ కాలనీలో నివాసముంటున్న పీరుసాహెబ్(40) మేస్త్రీ పనిచేస్తున్నాడు. ఈనెల 5న ఉదయం ఇంటి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలులో ఉంటున్న తన తల్లి వద్దకు వెళ్తున్నానని చెప్పి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

డంపింగ్ యార్డు ఎత్తేయాల్సిందే !

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- బాధితులకు అండగా నిలిచిన బీఎల్‌ఆర్..



ఆదర్శనగర్ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్, ఆదర్శనగర్‌లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును ఎత్తేయాల్సిందేనని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదర్శనగర్‌లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన చెత్త సేకరణ కేంద్రం కాస్తా డంపింగ్ యార్డుగా మార్చడంతో సమీప కాలనీల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో డంపింగ్ యార్డును ఎత్తేయాలంటూ.. బాధితులు చేపట్టిన ఆందోళనకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మద్దతు ప్రకటించారు. మంగళవారం ఆదర్శనగర్ డంపింగ్ వద్ద నెలకొన్న పరిస్థితులను ఆయన కాప్రా తహసీల్దార్ సుచరితతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఆదర్శనగర్‌లో ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డుతో ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రైవేటు ఏజెన్సీ తాత్కాలికంగా చెత్త సేకరణ పేరుతో ఇక్కడ ప్రవేశించి డంపింగ్‌యార్డుగా మారిస్తే సహించేది లేదన్నారు. ఇక్కడ ఉన్న చెత్తను పూర్తిగా తరలించాలని, నేటి నుంచి చెత్త వాహనాలు ఇటువైపుగా రాకూడదని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాకతో పెద్దఎత్తున స్థానికులు తరలిరావడంతో జవహర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు సిబ్బందితో తరలివచ్చి బందోబస్తు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, స్థానికనేతలు నేమూరి మహేష్‌గౌడ్, సీసీఎస్ ప్రతినిధి ఎంపల్లి పద్మారెడ్డి, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మల్కాజిగిరి: రాష్ట్రంలో పద్మశాలీ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పద్మశాలీ సంఘం నూతన అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ అన్నారు. ఇటీవల కమిటీ ఎన్నికల్లో ఆయన అత్యధిక ఓట్లతో గెలుపొందారు. మార్కండేయ పద్మశాలీ సంఘం మల్కాజిగిరి నాయకులు రాజ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. బాలనర్సయ్య, శ్రీనివాస్, నవీన్, శ్రీకాంత్, వెంకటకల్యాణ్, మధు పాల్గొన్నారు.

లోకసత్తా పార్టీ యువనేతకు పితృవియోగం

కాప్రా: లోక్‌సత్తా పార్టీ యువసత్తా రాష్ట్ర అధ్యక్షుడు బొర్రా శివరామకృష్ణ తండ్రి వెంకటేశ్వరరావు కన్నుమూశారు. సోమవారం రాత్రి మౌలాలీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన చికిత్సపొందుతూ.. తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ వెంకటేశ్వరరావు భౌతిక కాయానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నాలాను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్



లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

మేడిపల్లి: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటి మేయర్ కుర్రశివకుమార్‌గౌడ్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో లోతట్టు ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రుళ్లు వర్షం కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ మేయర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి నాలాను పరిశీలించి వరద సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను మంగళవారం బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 3వ డివిజన్ పరిధిలో వెంకటసాయినగర్, ఎంఎల్ఆర్ కాలనీ, ఎస్‌బీఆర్ కాలనీ, అమ్మసాని వెంకట్‌రెడ్డి కాలనీ, అంజయ్య ఎన్‌క్లేవ్, లక్ష్మారెడ్డి కాలనీల్లో నీలు పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్పొరేటర్లు కొత్త చందర్‌గౌడ్, చీరాల నర్సింహ్మ, కిరణ్‌కుమార్‌రెడ్డి, కొత్త దుర్గమ్మ, మేడ్చల్ నియోజకవర్గ బీ – బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, సీనియర్ నాయకులు పులకండ్ల జంగారెడ్డి, కొత్త విక్రమ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఈటలను కలిసిన నాయీ బ్రాహ్మణ సేవా సంఘం



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న నాయీ బ్రహ్మణ సేవా సంఘం ప్రతినిధులు

మల్లాపూర్: నాచారం, తార్నాక తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మంగళవారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నాయీ బ్రాహ్మణ సేవా సంఘానికి నాచారం బాబానగర్ కమాలాబాయినగర్‌లో భవనం నిర్మించాలని కోరుతూ.. వినతిపత్రం అందజేశారు. దీనికి ఎంపీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎంపీ నిధులతో భవనాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారన్నారు. అధ్యక్షులు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు రవీందర్ పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఎంటమాలజీ సిబ్బంది

కాప్రా: కాప్రా సర్కిల్ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణపై అవగాహన ర్యాలీ చేపట్టారు. కాప్రా సర్కిల్ నుంచి ఏఎస్‌రావునగర్ డివిజన్ రాధికా చౌరస్తా మీదుగా ఈసీఐఎల్ వరకు చేపట్టిన ఈ ర్యాలీని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహించి, దోమలతో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. దోమల ద్వారా డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, జికా వైరస్ తదితర వ్యాధులు వ్యాపిస్తాయని పేర్కొన్నారు. వర్షాకాలంలో వీటి కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎంటమాలజీ ఏఈ రమేష్, డీపీఓ దామోదర్‌రెడ్డి, ఎంటమాలజీ విభాగం శానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్, సూపర్‌వైజర్లు కనకయ్య, నరేందర్‌రెడ్డి, నర్సింహగౌడ్, ఈఎఫ్ఏ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

మౌలాలి: మౌలాలి డివిజన్‌లోని సంతోషిమానగర్‌లో అమ్మవారి జన్మతిథి సందర్భంగా మౌలాలి డివిజన్ కార్పొరేటర్ దంపతులు సునీతాచంద్రశేఖర్‌యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ సెంథిల్, కార్పొరేటర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. రాధాకృష్ణ, చంద్రయ్య, శంకర్, పలు కాలనీల అధ్యక్షులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం



హెచ్‌బీకాలనీలో..



జమ్మిగడ్డలో..

మల్లాపూర్ : ఎస్వీనగర్ కమాన్ వద్ద మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఎన్‌ఎస్‌యూఐ, సేవాదళ్ నేతలున్నారు.

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మంగళవారం డివిజన్ పార్టీ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బొజ్జ రాఘవరెడ్డి, కొత్త అంజిరెడ్డి, పత్తికుమార్, సీతారాంరెడ్డి, పావనీరెడ్డి, శ్రావణ్‌కుమార్‌గౌడ్, సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, అల్లూరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రా: జమ్మిగడ్డలో జరిగిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, కాంగ్రెస్ నేతలు కొత్త అంజిరెడ్డి, రాఘవరెడ్డి, సీతారాంరెడ్డి, అల్లూరయ్య, రాజన్న, పత్తికుమార్, అనిల్, వెంకట్‌రెడ్డి, శ్రీను, పెద్ది నాగరాజు, నాగలింగం తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్: అల్వాల్‌లో మచ్చబొల్లారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్, అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, అశోక్‌రెడ్డి, యాదగిరి, నరేష్, లక్ష్మీకాంత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, స్వామి, విష్ణురావు, వెంకటేష్, దేవేందర్, నాగేశ్వర్‌రావు, లావణ్య, బబిత, పద్మ, శశికళ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్: కాంగ్రెస్ పార్టీ బీ–బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో గౌతంనగర్ డివిజన్ రాజశ్రీనివాస్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. నాయకులు బీకే. శ్రీనివాస్, శ్రీనివాస్, ప్రవీణ్, సంపత్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, శంకర్, నాగరాజు, ఫరీద్, మబ్బు, సత్యనారాయణ, చెన్నారెడ్డి, రామచందర్, నాగరాజు, కొమురయ్య, రాజు, చంద్రకాంత్ పాల్గొన్నారు.

- మిర్జాలగూడ చౌరస్తాలో కాంగ్రెస్‌నేత సురేష్‌యాదవ్ రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

రామంతాపూర్: దేశంలో ఐటీ సాంకేతిక విప్లవాన్ని ప్రవేశపెట్టిన ప్రదాత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రామంతాపూర్ ప్రధాన రహదారిలోని రాజీవ్ విగ్రహానికి ఆయన సీనియర్ నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు.



నివాళులర్పించిన పరమేశ్వర్‌రెడ్డి తదితరులు



జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



అల్వాల్‌లో కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్